చిన్నప్పుడు చదువుకున్న ఈ కథలు నెమ్మదిగా ఒకటొకటి గుర్తు తెచ్చుకుని రాయటం మొదలు పెట్టాను. అందులో భాగంగా మొదటగా ఆవు - పెద్దపులి కథ ఇదిగో. ఇక చదువుకోండి పిల్లలూ ....

# ఆవు - పెద్దపులి

 

ఒక అడవిలో ఒక పులి ఉండేది. అది ఆకలితో తిరుగుచుండగా దానికొక ఆవు కనపడింది. అలా కనపడగానే దానిని తినటానికి పులి , ఆవు మీద పడింది. అప్పుడు ఆ ఆవు మనసులో భయపడినది గాని, ఎలాగూ పులి చంపితింటుంది అని నిశ్చయించుకుని

" అయ్యా నేను ఈ మధ్యనే ఈనాను. నా దూడ పాలకి ఏడుస్తూ ఉంటుంది. నేను వెళ్ళి పాలు ఇచ్చి ఇప్పుడే వస్తాను. ఆ దైవ సాక్షిగా నా మాట నమ్ము" అని పులిని అడిగింది.

ఆ మాటలు పులి రాజు నమ్మి "పోయి రా" అని చెప్పగానే ఆ ఆవు పరుగెత్తుకుని పోయి తన దూడకి కడుపునిండా పాలు ఇచ్చి, తోడి పశువులకు దూడని అప్పగించి పులి వద్దకు వచ్చింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు మన పులి రాజు, ఆవు తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనందుకు సంతోషించి , దాని చంపక దయతో విడిచి పెట్టింది. ఆవు పులిని దయా గుణాన్ని మెచ్చుకుని ఇంటికి పోయి తన దూడతో హాయిగా కాలం గడిపింది.

## ఈ కథలో నీతి ఏమిటి పిల్లలూ ?

## సత్యము వలన ఎల్లప్పుడూ మేలు కలుగుతుంది. ఎప్పుడూ అబద్ధాలు ఆడకూడదు.

Keywords: Avu Puli Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Avu , Dooda, Puli

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com